# అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి



వివరాలు మొయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 02 ఆగస్టు, 2025 | పేజీలు :08

# సకాలంలో రైతులకు యూరియా అందించాలి



## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రైతులకు సకాలంలో యూరియాను అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న కల్వల సింగిల్ విండో గోదాము ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యూరియా కి సంబంధించి మార్క్ఫెడ్ కి ఎప్పటికప్పుడు డ్యూస్ లేకుండా చూడాలని సంబంధిత అగ్రికల్చర్ అధికారి కి ఇండెంట్ అందించాలని సూచించారు. ఈ సీజన్ లో ఇప్పటివరకు సంఘంలో 5500 బస్తాలు అమ్మకం చేపట్టామని ఆగస్టు మాసంలో 4500 బస్తాలు అవసరమని సంఘ సీఈవో రమేష్ , ఏ వో నాగార్జున కలెక్టర్ కు వివరించగా, త్వరలో స్టాకు అందిస్తామని విడుతల వారీగా రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేపట్టాలనీ సూచించారు. పట్టదార్ తో పాటు కౌలు దారుల ను గుర్తించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, తహసిల్దార్ బషీరుద్దీన్, వ్యవసాయ శాఖ అధికారులు, చిన్న కాల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ రమేష్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి**

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,ఎంపియూపిఎస్, ప్యాక్స్ ఎరువుల గోడౌన్, నారాయణ పూర్ గ్రామంలోని ఎంపిపిఎస్,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్ వాడి కేంద్రం, సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నారాయణపూర్ గ్రామంలోని హపాఠశాలల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి రాబోయే ఐదేళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. సుల్తానాబాద్ మండలంలో 526 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, 94 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయని అన్నారు. చిన్న కల్వల గ్రామం లో మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల స్థలం లోకి నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణలో ఉండేలా చూడాలని అన్నారు.ఎరువుల గోడౌన్ లో స్టాక్ పరిశీలించిన కలెక్టర్ రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, ఎవరైనా రైతులు పాస్బుక్ తీసుకురాకుండా వస్తే వారిని తిరిగి పంపవద్దని వారు ఎక్కడ సాగు చేస్తున్నారు తెలుసుకొని కావాల్సిన ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో ఫార్మసీ, ఔట్ పేషెంట్ వార్డు, జనరల్ వార్డు, పిల్లల వార్డు, గర్భిణీ మహిళలకు వార్డు ను పరిశీలించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో నెలకు 29 ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన అదనపు సిబ్బంది, స్కాన్ మిషన్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి లో వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ బషీరుద్దిన్,మండల పంచాయతీ అధికారి సమీర్ రెడ్డి, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య,మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు

# ఇసుక కొరత లేదు



## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణాదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రీప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు

# ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ప్రజాపక్షం/బైంసా :** నియోజకవర్గంలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. శుక్రవారం బైంసా లోని ఆయన నివాసం లో వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.హాస్టల్ లలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. తక్కువ విద్యార్థులుంటే అందుకు కారణాలేంటో తెలుసుకొని విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు రోగాలు దరిగేరకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు.

వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, సమస్యలపై ఆరా తీశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పేద విద్యార్థులకు అండగా ఉండాలని సూచించారు. సమావేశంలో వార్డెన్లు పాల్గొన్నారు.



# శాంతినగర్‌లో శుక్రవారం సభ, తల్లిపాల వారోత్సవాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండల్ కొత్తపల్లి సెక్టార్ శాంతినగర్ అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం సభ, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపివో సబిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహసిస్తున్నామని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టడం వల్ల కలిగే లాభాలు, నార్మల్ డెలివరీ యొక్క ఇంపార్టెన్స్‌పై వివరించారు. మహిళలు తమ సమస్యల ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని, ప్రతి మహిళా గర్భిణీ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. ఆరోగ్యమహిళ కార్యక్రమంలో మహిళలందరికీ 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ సిడిపివో సబిత, డిఎంహెచ్‌వో వెంకటరమణ, సఖి లక్ష్మి, చైల్డ్ లైన్ సంపత్, మహేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వప్న, బిసి సతీష్, గర్భిణీలు బాలింతలు, కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్, ఆశా ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా? తెలుసుకోవడం కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముకరంపురలోని కళాశాల స్థాయి బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన నరేందర్‌రెడ్డి నాణ్యమైన భోజనం అందించే విషయంలో, మెనూ ప్రకారం ఆహారం అందించే విషయంలో ఎక్కడా రాజీపడొద్దని వార్డెన్‌కు సూచించారు. మధ్యాహ్నం ఇవ్వాల్సిన మెనూలో కొన్ని ఇవ్వకుండా సాయంత్రం ఇస్తున్నామని వార్డెన్ పేర్కొనగా అలా కాకుండా మెనూ ప్రకారం ఎప్పుడు ఏది ఇవ్వాలో అది ఇవ్వాల్సిందేనని నరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. విధ్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెస్‌చార్జీలు పెంచిందని తెలిపారు. ఎక్కడా రాజీ పడకుండా మంచి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుడా చైర్మన్ ఆకస్మికంగా సందర్శించడంతో సంబంధిత సిబ్బంది హడావిడి చేశారు.

## కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంఘం అధ్యక్షుడిగా పెది బక్కయ్య, ఉపాధ్యక్షులుగా బండారి రాజేశం, సభ్యులుగా పెద్ది శంకర్, పెద్ది రాములు, ఇరుమండ్ల లచ్చయ్య, గుంటి రాజయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ రాజన్నల ప్రణీత రాజు, ఏఎంసి డైరెక్టర్ గోస్కుల కొమురయ్య, యూత్ అధ్యక్షుడు జిట్టకుమార్, కుల పెద్దలు బీరయ్య, రవి, సతీష్‌లు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్‌లో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ డే వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆద్వర్యంలో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా షీ టీం ఇన్స్‌పెక్టర్ శ్రీలత హాజరై విధ్యార్థులతో మాట్లాడారు. యువతలో నైతికత, నాయకత్వ లక్షణాలు, మహిళా భద్రతపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శినిలు మాట్లాడుతూ స్కౌట్స్ గైడ్స్ శిక్షణ విధ్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. విధ్యార్థులు స్కౌట్ యూనిఫార్మ్ ధరించి ప్రతిజ్ఞ, పాటలు, శాసనాలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ జి.మల్లేశం, గైడ్ కెప్టెన్ జి.సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘానికి విరివిగా విరాళాలు



**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం అభివృద్ధి, బలోపేతానికి పట్టణంలోని కులబాంధవులు విరివిగా విరాళాలు అందిస్తూ తోడ్పాటును అందిస్తున్నారు. మున్నూరుకాపు సంఘం పట్టణ నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పాటుకాగా సంఘం అభివృద్ధికై తగిన ఆర్థిక సహకారాన్ని అందించాల్సిందిగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చీపిరిశెట్టి రాజేష్, బండి మహేష్, ఉపాధ్యక్షులు చల్ల రవి, ముత్తినేని లక్ష్మణ్‌లు కులస్తులకు పిలుపునిచ్చారు. దీనికి స్పందనగా స్వచ్ఛందంగా ముందుకు వస్తూ నగదు రూపంలో భారీగా విరాళాలు కమిటీకి అందిస్తున్నారు. మొదటి రెండు రోజుల్లో పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు ముత్తినేని నారాయణ, సంగి ఆనంద్, తోట రాజన్న(రవిరాజ)లు తలా లక్ష రూపాయలు విరాళంగా అందించగా కళ్యాడపు శ్రీనివాస్ రూ.30 వేలు, తోట శంకర్ రూ.25 వేలు, కావెట్టి సత్యనారాయణ రూ.20 వేలు, స్తంభంకాడి సునీల్ రూ.10016 అందించగా చాలా మంది చేయూతనందించేందుకు సిద్ధమయ్యారు. పట్టణ కుల బాంధవులు తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో సాధ్యమైనంత త్వరగా భవన నిర్మానాలకు కృషి చేస్తామని తెలిపారు. ఆర్థికంగా సహకరిస్తున్న మున్నూరుకాపు కులస్తులకు అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మహేష్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజమే..డిపిఎం రమణయ్య



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సహజమేనని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రమణయ్య అన్నారు. బదిలీపై పెద్దపల్లి జిల్లాముత్తారం మండలం నుండి రామగిరి మండలానికి వెళ్తున్న ఐకేపీ ఏపీఎం దొమ్మటి పద్మను మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని విధి నిర్వహణలో ఏపీఎం దొమ్మటి పద్మ మండలంలో చేసిన సేవలు అమూల్యమైనవన్నారు.ముత్తారం ఏపీఎంగా పనిచేసిన 10 సంవత్సరాల కాలంలో ఏపిఎం స్థానిక మహిళకు సమర్థవంతంగా సేవాలాంధించి ఆదరణ పొందారని, విలువైన సేవలు మహిళా సంఘాలకు అందించారని పేర్కొన్నారు.అనంతరం కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాలు,వీవోఏలు బదిలీపై వెళ్తున్న ఏపీఎంను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏపిఎం పద్మ మాట్లాడుతూ మండలంలో విధులు నిర్వహించిన సంవత్సరాలలో పాటు నాకు సహకరించిన ప్రజలకు,వివిధ పార్టీ నాయకులకు తోటి ఉద్యోగులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న ఒడిదుడుకులతో బదిలీ పై వెళ్తున్న మండలంలో నిరంతరం మహిళలకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసిలు రాజ్యలక్ష్మి,తిరుపతి,రాధిక, సివో మల్లేష్,ఎంఎస్ఏ కవిత, శ్రీనిధి మేనేజర్ ప్రభాకర్ తోపాటు విఓఏలు,సిఏలు, మహిళల సంఘల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో డ్రామాలు




**ప్రజాపక్షం/కొత్తపల్లి :** బిసి రిజర్వేషన్ల పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ నేత, మాజీ స్పీకర్ మధుసూదన చారి దుయ్యబట్టారు. ఎన్నికల హామీల్లో భాగంగా 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తామన్న హామీలపై మాట నిలబెట్టుకోవాలన్నారు. కొత్తపల్లి మండలం చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బిసి సన్నాహక సభకు ముఖ్య అతిధిగా హ ఆజరై మాట్లాడారు. బిఆర్ఎస్ ఒక అంశాన్ని లక్ష్యంగా తీసుకుంటే పూర్తయ్యేవరకు అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తరావత బిసి సంక్షేం, అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ ముందుకు సాగారన్నారు. బిసి సబ్‌ప్లాన్ చట్టబద్ధత, ఐదేళ్లలో లక్ష కోట్ల నిధులు వెచ్చించి వెలుగులు నింపుతామని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు కల్పించి తుంగలో తొక్కుతున్నారన్నారు. టక్కు టమార విద్యలు ప్రదర్శించి ప్రజలను మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. తమిళనాడు ప్రభుత్వం దేవెగౌడ్ సీఎంగా ఉన్న కాలంలో ఢిల్లీలో పాగా వేసి రిజర్వేషన్లు సాధించుకున్నారని తెలిపారు. రేవంత్ ప్రభత్వం ఆ పని చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బిసిలకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టేందుకు ఈ నెల 8న కరీంనగర్‌లో బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, బిసిలు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ ఏ కార్యక్రమం చేపట్టినా కరీంనగర్‌లో విజయవంతమైందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్‌సింగ్, జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ, కొత్తపల్లి మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ కార్యకర్తలున్నారు.

## అథ్లెటిక్ రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధార్థ విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్కూల్ లో జూలై 21న నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలోభగత్ నగర్ లోని సిద్దార్థ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఎం, సాయి చైతన్య అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ నెల 3, 4 తేదిలలో హన్మకొండ లోని జవహార్ లాల్ స్టేడియంలో నిర్వహించే అండర్ 14 ట్రయల్లిన్‌బి విబాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సిద్దార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని శ్రీపాల్ రెడ్డి అబినందించారు.

## ‘పారమిత’లో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ కరీంనగర్:** కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రదానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయ కర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రదానోపాద్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ అని, సమాజ సేవ కొరకు సిద్దంగా ఉంటామనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు.ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్, రాష్ట్రపతిల అవార్డులు పొంది క్రమశక్షణ మరియు విలువలతో కూడిన జీవితాన్నిగడుపుతూ దేశ సేవా చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత వ్యిదాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుబాకాంక్షలు తెలిపారు.

## ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థికి అభినందన

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పాదండి మండలంలోని ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2024 2025 పదవ తరగతి బ్యాచ్‌లో చదివిన దీకొండ యశ్వంత్ అనే విద్యార్థి మహబూబ్‌నగర్‌లోని ట్రిపుల్ ఐటిలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా విధ్యార్థికి పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఘనంగా సత్కరించింది. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ యశ్వంత్‌ను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విధ్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఉన్నత శిరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాషా వీరేందర్, శారద, సమత, కృష్ణ, లక్ష్మి, వేణుమాధవ్‌లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రంలోని 12 వ వార్డులో ఇటీవల గర్షకుర్తి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని శుక్రవారం చొప్పదండి కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్ పరామర్శించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు 50 కిలోల బియ్యం మృతురాలి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, సీనియర్ నాయకులు గుర్రం రమేష్, మావురపు రాములు, నాయకులు బొడిగె తిరుపతి, బొడిగె వెంకట్‌లు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందుతులకు 5 సంవత్సరాల జైలు శిక్ష

ప్రజాపక్షం/వేములవాడటౌన్: హత్యాయత్నం కేసులో నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష, 1000/ రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతు బోయినపల్లికి చెందిన ఫిర్యాది అలువాల లచ్చవ్వ భర్త ముత్తయ్య తేదీ 17.2.2023 రోజున వేములవాడ పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదులో తన కొడుకు శ్రీనివాస్‌కి 15 సంవత్సరాల క్రితం భూపతి మల్లయ్య కుతురితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు సంతానం కలుగగా పిర్యాది కోడలు కొద్ది రోజుల క్రితం పురుగుల మందు త్రాగి చనిపోవడంతో ఆమె మరణానికి ఆమె భర్త మరియు కుటుంబ సభ్యులే కారణమని భావించిన ఆమె తండ్రి భూపతి మల్లయ్య, అన్న విజయ్ గ్రామం తేదీ 17.2.2023 రోజున బాధితుడు శ్రీనివాస్ మరియు అతని స్నేహితుడు మోహన్‌లు చింతల్తానా గ్రామ శివారులో నిందితులు ఇద్దరు కలిసి శ్రీనివాస్‌ని కర్ర మరియు ఇనుప రాడుతో కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించారు. అప్పటి ఎస్సై ఎండి రఫీక్ ఖాన్ కేసు నమోదు చేయగా, సి.ఐ, ఓ. వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా కోర్టు కానిస్టేబుల్ కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు



రాజిరెడ్డి వాదించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు. కేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎండి రఫీక్ ఖాన్ ఎస్సై, సిఐ ఓ. వెంకటేష్, ప్రస్తుత సి.ఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజి రెడ్డి, సి.యం.ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సి.యం.ఎస్ కానిస్టేబుల్ మధుసూదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## విరాళమందించిన దాతకు ఘన సన్మానం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి చెరువు కట్ట సమీపంలో నిర్మాణం చేపట్టనున్న భారీ పరమ శివుడి విగ్రహానికి విరాళం అందించిన దాత ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి సమిండ్ల కిషన్ రావు ఒక లక్ష 16 వేల రూపాయలు శివుడి విగ్రహ నిర్మాణానికి అందించడంతో కమిటీ సభ్యులు కన్న రమేష్, పడాల రంగస్వామి, ఆది కోటేశ్వరరావు, దాసరి రాజయ్య, పడాల శ్రీనివాస్, కిషన్ రావు ని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. గ్రామస్తుల అందరి సహకారంతో త్వరలోనే విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

## రౌడీ షీటర్‌పై పిడి యాక్ట్



ప్రజాపక్షం / చందుర్తి : భూవివాదంలో హత్యకేసులో నిందితుడిగా ఉన్న మండల కేంద్రానికి చెందిన బొల్లు మనోజ్ ( 20) అనే రౌడీ షీటర్ పై పీడీ యాక్ట్ నమోదు చేసి శుక్రవారం చర్లపల్లి జైలుకి తరలించినట్లు గా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన బొల్లు మనోజ్ ( 20), 2023 సంవత్సరం లో హత్య కేసు,దొంగతనం,పలువురిని బెదిరించడం కేసులలో నిందితుడిగా ఉండగా 2024 లో అతడిపై రౌడీ షీట్ తెరిచాన్నారు.పలుమార్లు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎలాంటి మార్పు రాకపోగ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం తో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో నిందితుడికి పీడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి చర్లపల్లి జైలుకి తరలించామన్నారు.జిల్లా లో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ లపై నిత్యం పోలీసుల నిఘా ఉంటుందని , శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమని ఎస్పి మహేష్ గీతే హెచ్చరించారు.

## పుట్టినరోజున సేవా కార్యక్రమాలు అభినందనీయం



ప్రజాపక్షం /సుల్తానాబాద్: లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమార్ కుమారుడు డా. అఖిల్ కుమార్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు అన్నారు. మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 60 మంది స్కూల్ పిల్లలకు మధ్యాహ్నం పూట భోజనం చేసేందుకు మీల్స్ స్టీల్ ప్లేట్లు దీకొండ భూమేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ పుట్టినరోజు లు కానీ పెళ్లిరోజులు నిర్వహించే ప్రతి ఒక్కరూ హంగులు ఆర్భాటాలతో డబ్బులు వృధా చేయకుండా పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమార్ వారి యొక్క కుమారుడి జన్మదిన వేడుకలు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించి వారికి భోజన వసతికి స్టీల్ ప్లేట్లు అందించడం ఎంతో అభినందనీయమని తెలిపారు . కార్యక్రమంలో సుల్తానాబాద్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు, జిల్లా కో ఆర్డినేటర్ వలస నీలయ్య, క్లబ్ ప్రతినిధులు పిట్టల వెంకటేశం, ఆడెపు పాండురంగ, కన్న రమేష్,మాజీ సర్పంచ్ గుజ్జేటి దేవేంద్ర వెంకన్న,డా దాసరి రమణారెడ్డి దాసరి సత్యనారాయణ నాతోపాటు పాఠశాల అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో వృత్తిని నిర్వహించాలి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పంచాయతి రాజ్ సబ్ డివిజన్ లో 9 సం.లుగా అంకిత భావంతో తన వృత్తిని నిర్వహించానని ఈఈ కొరిమి దేవేందర్ అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో పంచాయతీరాజ్ విభాగంలో సబ్ డివిజన్ ఈఈ గా విధులు నిర్వహిస్తున్న కొరిమి దేవేందర్ గురువారం ఉద్యోగ విరమణ పొందు తున్న సంధర్భంగా పంచాయతీరాజ్ కార్యాల యం నందు పదవి విరమణ సన్మాన మహోత్సవ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఈ చక్రవర్తి, ఎంపీడీవో దివ్యదర్శనరావు హాజరై ఉద్యోగ విరమణ పొందిన కొరిమి దేవేందర్ ని శాలువాలతో ఘనంగా సన్మా నించారు.పంచాయతీ రాజ్ లు 9 సం.రాలుగా విధులు నిర్వ హించి అందరి మన్ననలను పొంది, సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని వా రు కొనియాడారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేషజీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారో గ్యాలతో సుఖ సంతో షాలతో గడపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పంచాయతీ ఇంజనీరు గిరీష్ బాబు, సుల్తానాబాద్ ఏఈ సచిన్, ఎలిగేడు ఏఈ రవీంద్ర, శ్రీనివాస్ తో పాటు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యలయం ముందు బైఠాయించి ప్లా కార్డులతో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మహిళలకు మహాలక్ష్మీ పథకం ద్వారా 2500 రూ।।లు, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, విద్య భరోసా కింద 5 లక్షలు, విద్యార్థులకు ఫ్రీ ఇంటర్నెట్ వంటి అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచి కాలాయాపన చేస్తుందని, ఇప్పటికైన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని లేని పక్షంలో మహిళా మోర్చ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతల లహరి, మాజీ ఎంపిటిసి ధరావత్ రజిత, జిల్లా కార్యదర్శి దుంపెన స్రవంతి, బూత్ అధ్యక్షులు మాలవత్ స్వరూప, జోనకంటి తేజశ్రీ తో పాటు మహిళలు, బిజెపి మండల అధ్యక్షులు రేపాక రాంచంద్రారెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, కిరణ్ నాయక్ లు పాల్గొన్నారు.

## కారు-ట్రాక్టర్ ఢీ.. ఇరువురికి గాయాలు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి ముత్తారం మండలం అడవిశ్రీ రాంపూర్ గ్రామం నుండి ఖమ్మంపల్లి వైపు వెళ్తున్న కారు గ్రామ శివారులోని పంట పొలాల్లో పనులు ముగించుకుని గ్రామానికి వస్తున్న ట్రాక్టర్ మానేరు ఇసుక క్వారికి వెళ్లే రోడ్డు సమీపంలో గురువారం రోజు రాత్రి సమయంలో ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కారులో వివాహం వేడుకలు ముగించుకోని కారులో వెళ్తున్న వ్యక్తి పొలం పనుల నుండి ట్రాక్టర్ తో ఇంటికి వస్తున్న వ్యక్తి ఎదురెదురుగా ఢీకొన్నాయి.దీంతో ఇరువురికి గాయమైనట్లు తెలిపారు.గాయాల పాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## సిపిఐ సీనియర్ కార్యకర్త రొంటాల లింగయ్యకు మాతృ వియోగం



ప్రజాపక్షం/పెద్దపల్లి : సిపిఐ, ఎఐటియుసి సీనియర్ కార్యకర్త రొంటాల లింగయ్య తల్లి రొంటాల నర్సమ్మ (85) అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించారని విషయం తెలిసి గోదావరిఖని సీతానగర్ లో ఉన్న లింగయ్య ఇంటికి వెళ్ళి వారి తల్లి నర్సమ్మ భౌతిక దేహం పై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, సిపిఐ నాయకులు జగన్నాథం, సుందర్ రాజ్ తదితరులు ఉన్నారు.

## పుట్టిన పిల్లలకు తల్లిపాలు శ్రేయస్కరం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. ఆగస్టు 1 నుండి 7 వ తారీఖు వరకు తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి లోని బాలింతలకు మరియు వారి సహాయకులకి తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు పట్టే విధానం చక్కగా వివరించి, వారికున్న అపోహలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్, పిల్లల వైద్య నిపుణులు డా. సంధ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో క్రిసెంట్ హై స్కూల్ విద్యార్థులకు పథకాలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఎస్.టి.పి.సి. లో నిర్వహించిన జిల్లా స్థాయి అసోసియేషన్ ఆటల పోటీలలో క్రిసెంట్ పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని బి.మధుప్రియా ట్రైయాథ్లాన్ ఈవెంట్‌లో పాల్గొని రజత పతకం (సిల్వర్ మెడల్) , పదవ తరగతి విద్యార్థి అబ్దుల్ ఇర్ఫాన్, 400m పరుగు పందెం లో కాంస్య పథకం సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఎస్ డబ్ల్యూ ఆయాజ్ తెలిపారు.అలగే ఆగస్టు 3 &4 తేదీలు హనుమకొండ లో ని జె.ఎన్. స్టేడియం లో జరగబోయే 11వ తెలంగాణ రాష్ట్రం జూనియర్ పోటీ లో మధుప్రియ క్వాలిఫై అయ్యిందని తెలిపారు.ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.డబ్ల్యు. అయాజ్, సి.ఇ.ఓ.తహ బిలాల్ ,మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ టి.విజయ్ కుమార్, క్రిసెంట్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వాసియా తబస్సుమ్ మరియు బోధనా సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.విద్యార్థుల గెలుపునకు సహకరించిన పాఠశాల పి.ఇ.టి.లు రాజేందర్, మోహన్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఉట్నూర్ మండల సిపిఐ 4వ మహాసభలను ఎస్కే ఫయాజ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఉట్నూర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో విఫలమైందని ఆరోపించారు. ఇండ్లు ఇవ్వడంలో పక్షపాతంగా వ్యవహరిస్తుందని ఎద్దేవ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, ఒంటరి మహిలకు పెన్షన్లు, వృద్యాప్య పెన్షన్, రేషన్ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. సిజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సిపిఐ పార్టీ ఉట్నూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎస్కే ఫయాజ్, తొంమిది మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం. రమేష్, కాంతాబాయ్ పాల్గొన్నారు.

## 72 గంటల మహా నిరాహార దీక్ష



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బీసీల రిజర్వేషన్ కొర కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల మహా నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రెంట్ రాష్ట్ర అధ్యక్షుడు మరన్న అన్నారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీలకు అతీతంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 4 నుండి 7 వరకు హైదరాబాద్ లో ని ఇందిరాపార్క్ వద్ద కవిత 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు.కొన్ని పార్టీలు బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని మండిపడ్డారు.కావున బీసీల కోసం పోరాడుతున్న కవితకు మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం మహా నిరాహార దీక్ష గోడపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా తెలంగా ణ జాగృతి అధ్యక్షుడు లక్ష్మ ణ చారి, ఒడ్డెర సం ఘం అధ్యక్షుడు భూపతి, నాయి బ్రాహ్మణ నాయకులు గంగాధర్, తెలంగాణ జాగృతి నాయకు లు, తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్ల సమస్య నీటి సమస్య లైట్ల సమస్య నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ కు వినతి పత్రం బిజెపి నాయకులు బైంసా టౌన్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.రానున్న పండుగ దృష్ట ఇప్పుడే రోడ్ల సమస్య తీర్చే బాగుంటుందని జా యింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా పనులు ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది. బిజె పి టౌన్ అధ్యక్షుడు రావుల రాము బిజెపి ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్ ఉప గాలి రాజన్న బీజేవైఎం అజెంబ్లీ కన్వీనర్ ముళ్ళవార్ అనిల్ మాజీ కౌన్సిలర్ అల్లెం దిలీప్ టౌన్ సెక్రెటరీ సందుల శంకర్ బిజెపి యువ నాయకులు న్యామతాబాద్ లింగో జి,కసర్లోల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితేనే విజయం

**ప్రజాపక్షం/నిజామాబాద్:** లక్ష్యంతో చదివితే వి జయం మీ స్వంతమవుతుందని ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక కార్యనిర్వాహక అధ్యక్షులు రమావత్ లాల్‌సింగ్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాం కులు సాధించిన విద్యార్థులను 202425 అకాడమీ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డుల ప్రదానం చేసి మాట్లాడారు. లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతమవుతుందన్నారు. ఉద్యోగం రాకపోతే నిరాశ చెందకుండా స్వయం ఉపాధి కల్పించేలా కంపెనీలు పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చ దివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. యువత డ్రగ్స్ దూరంగా ఉండాలని సూచించారు. అతిథులు డీఈఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీడబ్ల్యు నర్సయ్య, జీజీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, అడ్వకేట్ ఆశ నారాయణ మాట్లాడుతూ అవార్డులు అందుకున్న విద్యార్థులను ప్రశంసించారు. సాధారణ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించడాన్ని అభినందించారు.

# జలపాతం వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

పిప్పల్ధరి మండల సాధన కమిటి అధ్యక్షులు

తెలంగ్ బాపురావు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ధార్లొద్ది జలపాతం వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పిప్పల్ధరి మండల సాధన కమిటి అధ్యక్షులు తెలంగ్ బాపురావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ డిప్యూటి తహసిల్దార్, ఎంపిడిఓ లకు వారి కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగ్ బాపురావు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి 20కిలో మిటర్ల దూరంలో దార్లొద్ది గ్రామంలో అందమైన, ఏత్తైన జలపాతం ఉందని ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల గ్రామ పంచాయతీ దార్ లొద్ది(కే) గ్రామం వద్ద పైనుంచి పారి లింగుగూడ గ్రామపంచాయతీలోని దార్లొద్ది గ్రామంలో కింది భాగంలో చేరుతుందన్నారు. ఈ జలపాతాన్ని ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ,మహారాష్ట్ర నుంచి వందల మంది పర్యాటకులు వస్తున్నారన్నారు. జలపాతానికి సరైన రోడ్డు సౌకర్యం, మౌళిక వసతులు లేక పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారన్నారు. జలపాతం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితవనం ఏర్పాటు చేసి, పర్యటకుల కోసం మౌళిక వసతులు ఏర్పాటు చేస్తే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. హరితవనం ఏర్పాటు చేసి జలపాతం వద్ద రొడ్డు, మౌళిక వసతులు కల్పించాలని కోరారు. జలపాతం వద్ద చాలా ప్రమదాలు జరుగుతున్నాయని, హెచ్చరిక బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి జలపాతం అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి టంకే నాగోరావు, నాయకులు లక్ష్మ ణ్, అజయ్ ఉన్నారు.

## మహారాజుల కాలనీలో వాన బీభత్సం

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) మండలం మహారాజుల కాలనీలో గురువారం సాయంత్రం జరిగిన గాలీవాన భయానకంగా మారింది. బలమైన ఈదురుగాలులతో చెట్లు వాలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉరుములు , మెరుపులతో పాటు వాన తీవ్రత వల్ల స్థానికులు భయాందోళనకు లోనయ్యారు. గాలీ వానల సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఉద్యోగుల రక్షణలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర కీలకం




**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** ఉద్యోగుల రక్షణలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు కీలక భూమిక పోషిస్తున్నారని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ వృత్తి శిక్షణ కేంద్రంలో భూగర్భ ఉపరితల గనులు, ఇతర విభాగాలకు చెందిన ఫ్రంట్‌లైన్ సూపర్వైజర్లకు 12రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం సింగరేణిలో సదుపాయంగా ఉందని, ప్రస్తుతం ప్రారంభించిన శిక్షణతో వారు మరింత రక్షణతో పనులు నిర్వహించగలుగుతారు అని అన్నారు. భూగర్భ గనులలో పరిస్థితులను ముందుగా అర్థం చేసుకొని, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో సూపర్వైజర్లు ముందుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి బ్రాంచ్ సెక్రెటరి ఎస్కె బాజీ సైదా, శిక్షణ కేంద్ర మేనేజర్ కమురుద్దీన్, రాంరావు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి పోరుబాట

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి డివిజన్‌లో గురువారం ఎఐటియూసి ఆధ్వర్యంలో గనులు, విభాగాల్లో కార్మికులు శాంతియుతంగా ధర్నాలు నిర్వహించారు. అధికారులు, యాజమాన్యానికి వినతిపత్రాలు అందజేశారు. లాభాల వాట విడుదల, సొంతింటి పథకం అమలు, మెడికల్ బకాయిలు చెల్లింపు, క్యాంటిన్ వసతుల మెరుగుదల, ఖాళీ పోస్టుల భర్తీ, ఐపవర్ వేతనాలు వంటి డిమాండ్లను వినిపించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కొనసాగితే ఉధృత పోరాటం ఉటుందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమ నాథని సుదర్శనం, ఫిట్ కారదర్శులు, ఏరియా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఆటో కార్మికుల దినోత్సవం

**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ ఐబి ఫ్లైవర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా ఆధ్వర్యంలో ఆటో కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కోశాధికారి ఒరగంటి శుభకార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల ఐక్యత కోసం ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. జనరల్ సెక్రటరి కొత్త శంకర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, బాధ్యతగా వృత్తి నిర్వహించాలన్నారు. మహాలక్ష్మి పథకం ప్రభావంతో గిరాకీ తగ్గిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్‌ఖాన్, రేగుల రవి తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఆటో కార్మికుల దినోత్సవం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి జెండా ఎగురవేసి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆటో జెఎసి ప్రజాళికా చైర్మన్ గాజుల మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఉన్నత విద్య చదివిన యువత ఉద్యోగావకాశాల్లేక ఆటోలు నడుపుతున్నారని, మహాలక్ష్మి పథకంతో గిరాకీలు తగ్గి, 80 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్డీ లేని రుణాలు, నెలకు 12 వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని, ఆటో కారిమకులకు 50 శాతం ఇండ్లు కేటాయించాలని అన్నారు. లేకపోతే అసెంబ్లీ ముట్టడి చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన 120 మంది సీనియర్ ఆటో డ్రైవర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ మురళీధర్, పొ ట్ట మధుకర్, చల్ల విక్రమ్, కట్ట రాంకుమార్, కలవల అంజయ్య, మోయ్య రాంబాబు, ఎండి షఫి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిని సమయానికి ఆసుపత్రికి పంపించిన సేవాభావి సుభాష్

**ప్రజాపక్షం/ముధోల్:** మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన సోన్ కాంబ్లే హర్షిక రాజుకు శుక్రవారం ఉదయం పురిటినొప్పులు రావడంతో వారి కుటుంబ సభ్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవాభావి అయిన గడ్డం సుభాష్ ను చరవాణి ద్వారా సంప్రదించగా వెంటనే ఆయన తన సొంత వాహనంలో బైంసా ఏరియా ఆసుపత్రికి గర్భిణీని తరలించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సహాయం చేసే గడ్డం సుభాష్ ను సంప్రదించగా తన సొంత వాహనంలో ఆప్పత్రికి తరలించడంతో గర్భిణీ కుటుంబ సభ్యులు ఆయన్ను అభినందించడం జరిగింది.ప్రసవ సమయానికి ఆసుపత్రికి పంపించడంతో గర్భిణీ పండంటి పాపకు జన్మనిచ్చి ఆరోగ్యంతో ఉందన్నారు.ఎవరైనా ఏ సమయంలోనైనా నన్ను సంప్రదిస్తే నేను సహాయం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆశా కార్యకర్త భాస్కర్లోళ్ల విజయ, గర్భిణీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కడ్తాల్ పాఠశాలలో వేప పుల్లల వాడకంపై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/సోన్:** సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో రసాయన టూత్‌పేస్ట్‌ల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను నివారించడానికి,సహజ సిద్ధమైన వేప పుల్లలను వాడటం ఉత్తమమని కడ్తాల్ ప్రభుత్వ పాఠశాల హెచ్.ఎం.రాజుల దేవి రమేష్ బాబు తెలిపారు.ఈరోజు పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కొన్ని వందల సంవత్సరాల నుండి మన పెద్దలు ఈ పద్ధతిని అనుసరిస్తున్నారని, ఇది చాలా సురక్షితమైనదని పేర్కొన్నారు.ఉచితంగా లభించే వేప పుల్లలను ఉపయోగించడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని, అదే సమయంలో రసాయన టూత్ పేస్ట్‌ల వల్ల కలిగే అనేక రోగాలను నివారించవచ్చని హెచ్.ఎం.రమేష్ బాబు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం పిఎంపోషణ పథకంకింద రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని జన విజ్ఞాన వేదిక నాయకులు నర్రారామారావు అన్నారు. శుక్రవారం ధర్నా చౌక్‌లో దీక్షా శిబిరాన్ని ఏఐఎస్ఎఫ్, పౌర హక్కుల సంఘం, జన విజ్ఞాన వేదికల నాయకులు రఘురాం నాయక్, రవీందర్, నర్ర రామారావులు దీక్షా శిబిరాలను సందర్శించి కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఏఐటియుసి ఆద్వర్యంలో గత మూడురోజులుగా మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న



విషయం తెలిసిందే. దీక్షా శిబిరానికి ఏఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి ఓమయ్య అధ్యక్షత వహించగా వాల్గోల్ రవిందర్, నర్రా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం మాటల్లో పౌష్టికాహారం పెట్టాలని చెబుతున్నా, చేతల్లో ఆహారానికయ్యే ఖర్చులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా, నాణ్యమైన వస్తువులను ప్రభుత్వం సరఫరా చేయకుండా ఈ పథకం కొనసాగటం కష్టతరమవుతుందన్నారు. ఒక విద్యార్తికి నాణ్యమైన భోజనం పెట్టాలంటే ఇప్పుడున్న ధరల నేపథ్యంలో 25 రూపాయలు ఖర్చవుతుందని పది రూపాయలతో ఏ రకంగా నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమవుతుందో ప్రభుత్వం వివరించాలన్నారు. భోజనాన్ని వంటచేసి పెట్టే కార్మికుల వేతనాలను కూడా ప్రభుత్వం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన పదివేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని కార్మికులకు అపాయం జరిగితే రక్షణ కోసం ఇన్సురెన్సు సౌకర్యం, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్మికుల గుర్తింపు కోసం యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కార్మికులు అడుగుతున్న న్యాయమైన కోరికలు తీర్చాలని వారు చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న బోజన పథకం వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు సాయమ్మ, నాగలక్ష్మి, వనజ, గంగమణి, స్వరూప, మున్ని, బి, కవిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ జన్నారం :** అభయారణ్యంలోని ఇందనపల్లి రేంజ్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎఫ్‌డిఒ రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. కామన్‌పెల్లి, భర్తన్ పేట్ బిట్‌లో అభివృద్ధి చేసిన గడ్డి మైదానాలు, వాచ్ టవర్, మైసమ్మకుంట, బేస్ క్యాంపులను ఆయన పరిశీలించారు. అడవిలో కాలినడకన వెళ్లి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా క్రింది స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు, సహలాలు ఇచ్చారు. వన్యప్రాణుల అభివృద్ధి, సంరక్షణపై దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఓ జి. శ్రీధర్‌చారి, సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించాలి



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** మంచిర్యాల జిల్లా సిసిసి కార్నర్‌లో ఆటో కార్మికులు శుక్రవారం ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తూముల నరేష్ ఆదేశాలతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చిలుక మల్లేష్ మాట్లాడుతూ, ఆటో కార్మికులు క్రమశిక్షణతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. అన్ని విధాలుగా ప్రజలకు సహకరించాలన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు అంకతి సత్తన్న, ప్రధాన కార్యదర్శి రాజు, వైస్ ప్రెసిడెంట్ చంద్రయ్య, భూపతి శ్రీను, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు పాదయాత్ర

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకే ఏఐసిసి ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగానే జిల్లా గ్రంథాలయ సంస్త మాజీ ఛైర్మన్ మార చంద్రమోహన్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డితో కలిసి సుడిగాలి పర్యటనలు చేస్తు మండలంలోని పిప్రి, ఫతేపూర్, మంథని, సుర్బిర్యాల్ గ్రామాలను సందర్శించి గ్రామ బూత్ కమిటిల అధ్యక్షులతో జనసమీకరణ కోసం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మారా మాట్లాడుతూ నేడు ఆలూరు మండల కేంద్రం నుంచి శివాజీ చౌక్ మీదుగా ఆర్మూర్ పాత బస్టాండ్ వరకు పదికిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని మరుసటిరోజు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్మూర్ టౌన్‌లో శ్రమదాన కార్యక్రమం ఉంటుందని, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని



పాదయాత్రను శ్రమదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు. నేడు జరగబోయే పాదయాత్రకు ఆర్మూర్ మండల గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, శ్రేణులు, రైతులు అభిమానులు పాల్గొంటారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి వెంట ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఇసాపల్లి జీవన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్, సుర్బిర్యాల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 4న రిలే నిరాహార దీక్షలు

### ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ :** ఈ నెల 4న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలు ఎండిఎం కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటియూసి రాష్ట్ర కమిటి సభ్యులు కుంటాల రాములు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు ఎండిఎం కార్మికులతో కలిసి రిలే నిరాహార దీక్షల నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలకు ఎండిఎం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో



ఆదోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అయినాబాయ్, పుష్పలత, శశికళ, రమాదేవి, మహానంద, అనిత ఉన్నారు.

## గుడి ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలా?

**ప్రజాపక్షం/చెన్నూరుః** చెన్నూరులోని ప్రతాప మారుతీ ఆలయం ఆవరణలో పండ్ల షాపు నిర్వాహకుడు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడి పార్కింగ్ స్థలం చేసి షెడ్ ఏర్పాటు చేయడంతో భక్తులు వాహనాలు రోడ్డుపైనే నిలిపేస్తూ ప్రమాదాలకు గురవుతునానరు. ఇదే విషయంపై పలువురు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల బస్టాండు వద్ద అక్రమ షెడ్డులను తొలగించిన మున్సిపల్ అదికారులు, ఆలయానికి ఎదురుగా రోడ్డుపైన ఉన్న ఈ షెడ్డుపై మాత్రం కనీసం



స్పందన లేకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది. గుడి పరిసరాలు శుభ్రంగా ఉండాలన్న క్రమంలో అక్కడే అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో సంబంధిత శాఖలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ప్రజాపక్షం/బైంసా :** నియోజకవర్గంలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.శుక్రవారం బైంసా లోని ఆయన నివాసం లో వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.హాస్టల్‌లలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. తక్కువ విద్యార్థులుంటే అందుకు కారణాలేంటో తెలుసుకొని విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు రోగాలు రాకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు.వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, సమస్యలపై ఆరా తీశారు.బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విద్యార్థులకుఅండగాఉండాలన్నారు.

## లక్షెట్టిపేటలో వరలక్ష్మివ్రతం



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** లక్షెట్టిపేటలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో అష్టలక్ష్మి పూజలు నిర్వహించగా, ముందుగా లలితా పారాయణం, అనంతరం వేదపండితుల పర్యవేక్షణలో వ్రతాలు జరిగాయి. ఈ సందర్భంగా నరేందుల సాహితి మాట్లాడుతూ అందరూ సుఖశాంతులతో బాగుండాలని, శ్రావణమాసాన్ని భక్తిశ్రద్ధలతో గడిపే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. వ్రతానంతరం ఆలయ కమిటి తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్కీడీప్ విజేతలైన పల్లెర్ల పద్మ, చంద్రకళకు చీరలు బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మైలారపు సుధాకర్, పల్లెర్ల మహేందర్, తాటికొండ శ్రీనివాస్, గంప రాజేశం, మహిళా సంఘానికి చెందిన నరేందుల సాహితి, కాసం స్వప్న, అక్కినపల్లి రాధిక, బొల్లం హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**ప్రజాపక్షం/ జన్నారం :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో టిబి, మలేరియా, డెంగీ, లేప్రసి,వైరల్, హెపటైటిస్, ప్రసూతి సంబంధిత వ్యాధులపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రజలే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ ఉమశ్రీ, డాక్టర్ లక్ష్మి , కమలాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలు చేయాలి

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** ఉద్యోగుల శ్రేయస్సు కోసం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానిన్ని పునర్ధురించాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి పేర్కొన్నారు. ఆగస్టు 1న ఎస్‌టిఫ్‌ఐ జాతీయ స్థాయి రాజ్యోత్సవాల సందర్భంగా జెండాఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ 2004 తర్వాత నియాకమైన ఉపాధ్యాయులందరూ సిపిఎస్ విధానాంలో చిక్కుకుపోయారని, ఇది ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి 2020) పేరుతో విద్యను కార్పొరేట్ మయం చేయడం, కాషాయీకరణ దిశగా తీసుకెళ్లే చర్యలు జరగడం లేదని ఆమోదయోగ్యం కాదన్నారు. విద్యా రంగాన్ని కార్పొరేట్ ప్రభావం నుంచి కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సంఘాలదేని తెలిపారు. ఆగస్టు 2 నుంచి 5 వరకు జిల్లా, డివిజన్ స్థాయిలో ఎన్ఈపి, సిపిఎస్ వ్యతిరేకంగా అవగామన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా టిఎస్‌యూటిఎఫ్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు.జిల్లా ఉపాధ్యాక్షురాలు లైసెట్టి ప్రితి, కాదర్శి రాజ్‌కమలాకర్‌రెడ్డి, నాయకులు మహేష్, హనుమంతరావు, సురేస్, రంజిత్‌కుమార్, సమత కుమారి, శ్రీనివాస్, సాయి కృష్ణ, సుధా పాల్గొన్నారు.

# బిసి బిల్లు సాధన కోసం 72 గంటల దీక్షను విజయవంతం చేయాలి

### యుపిఎఫ్ జాగృతి నిజామాబాద్ నేతలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బీసీ బిల్లు సాధనకై జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత నిర్వహించతల పెట్టిన 72గంటల దీక్షను విజయవంతం చేయాలని యుపిఎఫ్ జాగృతి నిజామాబాద్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఇట్టి దీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఆగస్టు 4 నుంచి 7 వరకు హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కవిత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని దీక్ష తలపెట్టారని, ఇట్టి దీక్షను విజయవంతం చేయాలని, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు, జాగృతి అధ్యక్షులు సాల్వాచారి, అవంతికుమార్, డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బోనమెత్తుకున్న బహుజన బతుకమ్మకవితమ్మ అని, సామాజిక ఉద్యమాల్లో సామాజిక అంశాల పట్ల తెలంగాణ జాగృతి ఆవిర్భావం నాటి నుండే కవిత అగ్రభాగాన నిలబడ్డారని గతంలో అనేక అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో పోరాడారని ఉమ్మడి జిల్లా వేదికగా కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న అంశంపై నోరు మెదపటం లేదని, తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కవిత అన్ని జిల్లాల్లో బీసీ కులాలతో రౌండ్ టేండ్ సమావేశాలు అనేక ధర్నాలు, బీసీ మేధావులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డేడికేషన్ కమిటీకి సమగ్ర నివేదికను సైతం అందజేయటంతోనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై చలనం వచ్చిందన్నారు. జిల్లా నుండి పెద్ద ఎత్తునబీసీ కులాలకు సంబంధించిన నాయకులు, పూలే ఫ్రంట్ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చిన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు దర్శనం దేవేందర్, శంకర్, లక్ష్మి భరద్వాజ్, మురళి, హరీష్ యాదవ్, ఆకాష్, శోభ, సరిత, రేఖ, రాణి, సంతోష్,అజయ్, చంద్రకాంత్, శంకర్ పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో సిసి కెమెరాలు



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణం గాంధీనగర్ శివారు ప్రాంతంలో గల నల్ల పోచమ్మ దేవాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించిన ఖానాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల పొచమ్మ దేవాలయం అడవి ప్రాంతంలో ఉండడం వలన ఆలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం జరిగిందని,గతంలో పట్టణంలో గల వీరబ్రహ్మేంద్రస్వామి,ఎల్లమ్మ ఆలయాల్లో దొంగలు పడి ఎత్తుకెళ్లారని ఈ ఆలయం అడవి ప్రాంతానికి దగ్గర ఉండడం వల్ల ఇక్కడ ఈ సిసి కెమెరా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర చారి,సభ్యులు నాగరాజు,దాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లు కాలనీలో వనమహోత్సవం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని బొమ్మరిల్లు కాలనీలో వనమహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు స్థానికులు పలు రకాల చెట్లను నాటారు.కాలనీ అధ్యక్షుడు పోచయ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి రిదాన్ సాయి, భూషణ్, రవీందర్‌రెడ్డి, సంపత్ కుమారులు తదితరులు చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 150 మొక్కలు నాటారు. కాలనీలో పచ్చదనాన్ని పెంపొందిచడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం సాగింది.స్థానికులు ఈ తరహా కార్యక్రమాలను తరుచుగా నిర్వహించాలని సంకల్పించారు.

**ప్రజాపక్షం/బోధన్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని మధుమలాంచ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, మున్సిపల్ అధికారులు ముఖ్యర్, గణేష్, చరణ్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం




**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ గజానంద్ సూచించారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని జనక్యాపూర్, వైఎస్ఆర్ నగర్, ఆర్ఆర్ కాలనీల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లిన మున్సిపల్, వైద్య సిబ్బంది కూలర్లలోని నీటిని తొలగించారు. దోమల నివారణకు మందులు పిచికారి చేయగా, నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్స్ బాల్స్ వేశారు. ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ గజానంద్ మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడా వైద్యాధికారి వినోద్‌కుమార్, టిఎంసీ అరుణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దబ్బెట రాజు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జనహిత పాదయాత్రతో జనంలోకి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్రను ప్రారంభించనుందని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్,టీసీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ల సారథ్యంలో ఈ పాదయాత్ర నిర్వహించబడుతుందని,ఈనెల 3న ఖానాపూర్ నియోజకవర్గం నుంచి ఈ యాత్ర మొదలవుతుందని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న సాయంత్రం ఐదు గంటలకు కాంగ్రెస్ శ్రేణులు బాదన్‌కుర్తి చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు.అనంతరం 4వ తేదీన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేస్తారు.ముఖ్య నాయకులతో సమావేశమై ప్రజల ఆకాంక్షలను,ఇబ్బందులను అడిగి తెలుసుకుంటారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి,తమ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరిస్తారు.క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇవ్వనున్నారు.ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులను శ్రీహరిరావు కోరారు.స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలంటే జనంతో మమేకమవడం అత్యంత అవశ్యకమని ఆయన ఉద్ఘాటించారు.జిల్లా పరిశీలకులు రామ్ భూపాల్,మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమ భీమ్ రెడ్డి,అబ్దుల్ హది,ఆత్మ కమిటీ చైర్మన్ రామ్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్,వందల చైర్మన్ అజ్మహమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలి.ఖానాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా మాధ్యమిక విద్యా అధికారి జాదవ్ పరుశురాం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల తరగతిలో విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలు ఎంత ఎరకు పూర్తి అయినవి అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని సూచించారు.అలాగే పాఠ్యాంశాలు ఎప్పటికప్పుడు చదవాలని సూచించారు. ఐఐటి, జేఈఈ, ఎంసెట్,నీట్‌లకు సంబంధించిన ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్‌లు పెంచాలని సూచించారు.కళాశాల వివిధ రికార్డులను పరిశీలించి కళాశాల నిర్వహణ తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి అండగా జస్టిస్ చంద్రకుమార్

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** దిలావర్పూర్ మండలంలోని మాయపూర్ గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపకులు జస్టిస్ చంద్రకుమార్ అండగా నిలిచారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి,వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అనతరం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు.రైతుల కష్టాలను తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.రైతులు పండించే పంటలకు మార్కెట్లో మంచి ధర లభించేలా,పంటలు వేయడానికి ముందే మద్దతు ధరను ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ,కోశాధికారి సూర్యకిరణ్,పంచాయతీ కార్యదర్శి శేఖర్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యారీ దుర్గాదేవి సన్నిధిలో అకాడమీ డైరెక్టర్

**ప్రజాపక్షం/హాజీపూర్ :** హాజీపూర్ మండలంలోని ర్యాలీగఢ్‌పూర్ గ్రామంలో ఉన్న క్యారీ దుర్గావిని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ శుక్రవారం దర్శించుకున్నారు. మంచిర్యాలలో జరిగిన పోలీస్ అధికారుల సమావేశానికి హాజరయ్యే సందర్భంగా ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ విశిష్టతను వివరించగా, వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు. తిరుగుప్రసాదాలు, శేషవస్త్రంతో డైరెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసిపి ఎ.భాస్కర్, ఐపిఎస్, ఏసీపి ఆర్. ప్రకాష్, ఎసిపి మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, సీఐ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి సేవలు అపూర్వం

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మాజీ ఎంపిటిసి అయిన దేవోజీ భూమేష్ సేవలు కొనియాడదగినవని కాలనీవాసులు అంటున్నారు.తానూర్ బైపాస్ రోడ్డు మార్గాన పోస్టాఫీసు వెనకాల గల 7వ వార్డు కాలనీలో గత కొన్ని రోజులుగా రోడ్డుపై నీరు నిలిచి బురదమయంగా మారింది.దీంతో రోడ్డున నడిచే స్థానిక వాసులకు తీవ్ర ఇబ్బందిగా మారింది.కాలనీవాసుల ఇబ్బందులను గమనించిన ఆయన వెంటనే స్పందించి తన స్వంత నిధులతో రోడ్డుపై మొరం వేయించి మార్గం సుగమం చేశారు.దీనికి గాను కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాలం చెల్లిన మందులు, ఎరువులు అమ్మొద్దు

**ప్రజాపక్షం/ముధోల్ :** కాలం చెల్లిన మందులు,ఎరువులు వాడొద్దని తహసీల్దార్ శ్రీలత హెచ్చరించారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని గ్రోమోర్ మందులు,ఎరువుల కేంద్రాన్ని తనిఖీ చేశారు.మందులు,ఎరువుల స్టాక్ ను పరిశీలించి పలు సలహాలు,సూచనలు చేశారు.కొనుగోలు దారులకు తప్పనిసరిగా సంబంధిత రసీదు ఇవ్వాలన్నారు.స్థానిక మేనేజర్ యోగేష్ తో గ్రోమోర్ కేంద్రానికి సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రచన,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల, ప్రజల సౌకర్యార్థం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు మున్సిపల్ వర్కర్లకు, సానిటేషన్ వర్కర్లకు, మహిళా సంఘాల సభ్యులకు, పట్టణంలోని ప్రజలకు బీపీ, షుగర్, హెచ్ఐవీ, కంటి పరీక్షలు, వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేశారు. మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సమత, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబికా, డాక్టర్ విఠల్ రాజ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, డాక్టర్ మల్లయ్య, సూపర్ వైజర్ డాక్టర్ కిరణ్, టిబి టీం,హెచ్ఐవి టీం, ఫార్మాసిస్టులున్నారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే లక్ష్యం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఉమ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్‌గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు, టియు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ దశాబ్ధ కాల ఉమ్మడి జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు పట్ల సానుకూలంగా స్పందించి విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయించటంలో కీలకపాత్ర పోషించిన పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్నత విద్యాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించిందని అందులో భాగంగా జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు జిల్లాలో టియు స్థాపించిందన్నారు. కార్యక్రమంలో లాల్ సింగ్, జైత్‌రామ్, మహేష్‌రెడ్డి, అష్రఫ్, నరేందర్, మీరాన్ అలీ, అజయ్, సుభాష్, కౌశిక్‌సాయి, తేజ, పవన్, సాయి, సోను, అశోక్ పాల్గొన్నారు.



# బిజెపి, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా రేవంత్‌రెడ్డి?

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** బనకచర్ల ప్రాజెక్టును ఎలాగైన కట్టి తీరుతామన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వాఖ్యలపై రేవంత్‌రెడ్డి ,రాష్ట్ర బిజెపి నాయకులు ఇప్పటి వరకు స్పందించకపోవడంతో ఇరు పార్టీల లోగుట్టు బయటపడిందని మాజీమంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఖండించారు. బనకచర్ల ప్రాజెక్టును బిజెపి కేంద్ర ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారం ముందుకు పోతుందని లోకేష్ మాటలను బట్టి అర్థం అవుతుందన్నారు.బిజెపి,టిడిపి చేతిలో తెలంగగాణ సీఎం రేవంతరెడ్డి కీలుబోమ్మలా మారాడని దుయ్యబట్టారు.బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ మాటలను తెలంగాణ కాంగ్రెస్,బిజెపి ఇరు పార్టీలు ఖండించకపోవడం వారి చేతగాని తనానికి నిదర్శం అన్నారు.గతంలో సీఏం రేవంత్‌రెడ్డి బనకచర్లపై చర్చల కోసం ఢిల్లీ వెళ్ళేది లేదని పగలు ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి రాత్రికి రాత్రి మనసు మార్చుకోని ఢిల్లీ బయలు దేరడంలో ఆంతర్యం ఏమిటని రేవంత్ రెడ్డిని వేముల ప్రశ్నించారు. బనకచర్ల కడాతా మంటే కదా మనం అడ్డు చెప్పేదని అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు నారా లోకేష్ మాటలకు అడ్డు చెప్పడం లేదని ,తన గురువైన చంద్రబాబు మెప్పుకోసం కేంద్ర పెద్దల సహకారంతో తన స్వప్రయోజనాలకోసం తెలంగాణాను సీఏం రేవంత్ రెడ్డితాకట్టు పెడుతున్నాడని మండిపడ్డారు.ఓటుకు నోటులో పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి బిజెపి,చంద్రబాబులకు వత్తాసు పలుకుతున్నాడని అన్నారు.తెలంగాన నుండి 8 మంది బిజెపి ఎంపీలు గెలిచిన ఏ ఒక్క ఎంపీ కూడా బనకచర్లపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు.తమ పదవులు కాపాడుకోవడం కోసం నోరుమెదపడం లేదన్నారు.తెలంగాణాకు అన్యాయం చేసే బనకచర్లను అడ్డుకుంటామని,తెలంగాణాకుకేసీఆర్,బిఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్షా అన్నారు. బిజెపి, కాంగ్రెస్, టిడిపి చేస్తున్నఅన్యాయంపై అవగాహన కల్పిస్తామన్నారు.

# న్యాయం పట్ల విశ్వాసం పెంచాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డులు, కేసుల ప్రోగ్రెస్, సీసీ కెమెరా పర్యవేణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత, తదితర అంశాలపై పరిశీలించి స్టేషన్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెంచేలా పనిచేయాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో నేరాల నివారణకు గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పి వెంట కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం, కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి, ఈస్‌గాం ఎస్ఐ కళ్యాణ్ ఉన్నారు.

# ‘ఎమ్మెస్సి ఫారం’లో పారిశుద్ధ్య పనులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారం గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించే డ్రైడే యాక్టివిటీస్, పారిశుద్ధ్య పనులను డిప్యూటీ సీఈఓ, మండల స్పెషల్ ఆఫీసర్ రవి కుమార్, ఎంపీడీఓ శంకర్, ఎంపిఓ మన్మోహన్ శాస్త్రిలు శుక్రవారం పర్యవేక్షించారు. గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపర్చడానికి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు డ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. నిల్వ ఉన్న నీటిని తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చిన తెలియచేశారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం నిర్మాణంలోఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామ కార్యదర్శి రాజు,పంచాయతీ, ఆశ సిబ్బంది ఉన్నారు.

# ఆటో కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం




**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తునే ఉంటామని రాష్ట్ర అటో జెఏసి ప్రణాళిక ఛైర్మన్ గాజుల ముఖేష్ స్పష్టం చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి జెండా ఎగురవేసారు.రాష్ట్ర ఆటో జెఏసిప్రణాళిక ఛైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగ ఆవకాశాలు రాక ఉపాధి కోసం ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వల్ల అటో డ్రైవర్లు గిరాకులు లేక కుటుంబాలు గడవక రోడ్డున పడ్డారనిఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 80 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సీనియర్ ఆటోడ్రైవర్లను గుర్తించి 120 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు బెల్లంకొండ మధుకర్, పొట్ట మధుకర్, చల్ల విక్రమ్, కట్ట రాంకుమార్, కలవల అంజయ్య పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట సిఐటియు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎడపల్లి మండల కన్వీనర్ జంగం గంగాధర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వారికి పెండింగ్ బిల్లులు, వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యను పరిష్కరించని ఏడల పెద్ద ఎత్తున ఆగస్టు 6న హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చామంతుల లక్ష్మి , కార్మికులు దేవర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రజావేదిక

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** మహాత్మాగాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక ప్రజావేదిక శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డి.ఆర్.డి.ఏ డిపిఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సామాజిక ప్రజావేదిక నిర్వహించడం జరిగింది.మండలంలోని 12 గ్రామాలలో 01/01/2024 నుండి 31/03/2025 వరకు జరిగినటువంటి ఉపాధి హామీ పనులకు సంబంధించి ఎస్ఆర్పి వెంకన్న ఆధ్వర్యంలోగ్రామాలలోసామాజిక తనిఖీ బృందం పది రోజులపాటు గ్రామంలోని కూలీలను కలిసి వివరాలు సేకరించడం జరిగింది. మండల్ ప్రత్యేక అధికారి శంకర్,హెచ్ ఆర్ మేనేజర్ సుధాకర్,ఎంపీడీవో అరుణ రాణి, ఏపీవో దివ్య రెడ్డి,టి.ఎ.ఎఫ్ ఎ గ్రామపంచాయతీ కార్యదర్శులు కూలీలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి చేయూత పింఛన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లను కూడా మంజూరు చేయాలన్నారు. ఆగస్టు 13న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్‌లో నిర్వహించబోయే చలో హైదరాబాద్ మహాగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 5న ఆర్మూర్‌కు మందకృష్ణ మాదిగ రానున్నారని, ఆ రోజు జరిగే మహాగర్జనసన్నాహక సదస్సులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల మారుతి మాదిగ, ఎంఎంఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు పిల్లన గోయిల సావిత్రి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పెరవలి నాగభూషణం, తాడెం అబ్బయ్య, ఎం ఎస్‌పి నియోజకవర్గ నాయకులు జాదవ్, ఫకీర్ నాయక్, ఎంఎస్‌పి నాయకులు రమణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండ్ర పాండు మాదిగ, ఉపాధ్యక్షులుపోతనపల్లి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** జాతీయ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ఎంపికైన పది మండలాల నుంచి ఇద్దరు చొప్పున కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ కృషి సఖిల కోసం జైతాపూర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు ఆత్మ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. దీనిలో భాగంగా మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలోని రైతు పాపారావు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. జీవామృతం ఎలా తయారు చేయాలనే దానిపై వారికి ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చారు. ఈ సదస్సు రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్దతులపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, స్వయం సమృద్ధిని సాధించేందుకు తోడ్పడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ శిబిరం ఏడీఏ దైవ గ్లోరీ, వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వర్, ఆత్మ బీటీఎం భరత్ కుమార్, రైతు పాపారావు, మహిళలు పాల్గొన్నారు.

# ఆనాడు స్పీకర్‌కు అధికారాలు ఉన్నప్పుడు...ఈనాడు ఎందుకు ఉండవు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ముఖ్యమంత్రి పీఠాన్ని కించపరిచే విధంగా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి స్వయంగా కెసిఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇతర పార్టీల నాయకులను కండువా కప్పి ఆహ్వానించింది మీరు కాదా అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రశ్నించారు.శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.మీ పాలనలో ఎంపీటీసీ నుండి మొదలుకొని అందరు కార్యకర్తలను కండువా కప్పి ఆహ్వానించింది మీరు కాదా అన్నారు.ప్రజా ప్రతినిధులను మేము ఏమి బలవంతం చేయడం లేదని వారి ఇష్టంతో వస్తున్నారు అన్నారు.మాకు మీరు నీతి సూత్రం చెప్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజాస్వామ్యానికి నిదర్శనమని అన్నారు. ఈ దేశానికి ప్రజాస్వామ్యాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.గతంలో అధికారంలో ఉన్న పార్టీలు రాజకీయ పునరేకీకరణ పేరిట చట్టాలను అంశాలను తుంగలో తొక్కి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతుందని స్పీకర్ కు అధికారాలు లేవు అనడం విడ్డూరంగా ఉందన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఆరోజు ఒక మాట ఈరోజు ఒక మాట మాట్లాడుతున్నారని ప్రజలే ముక్కున వేలు వేసుకుంటున్నారని విమర్శించారు. ఆరోజు మాట్లాడిన మాటలకు ఆరోజు మాట్లాడిన మాటలకు ప్రజలే చిత్కరించుకుంటున్నారని ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. న్యాయస్థానాలకు మేము కట్టుబడి ఉంటామని ఆనాడే చెప్పామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేసే ప్రయత్నం మేము ఏ రోజు చేయలేదన్నారు. మీ పాలనలో నియంతృత్వ నిరంకుశ పోకడలతో ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించి నియంత లాగా కొనసాగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాలనతోనే ప్రజలు మీకు చరమగీతం పాడిన గుణపాఠం నేర్చుకోకపోవడం బాధగా ఉందన్నారు. అవినీతితో సంపాదించిన సొమ్ముతో దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో తనకు నచ్చినట్లు చేశారని అన్నారు. గోబెల్స్ ప్రచారాలను ఇప్పటికైనా మార్చుకోవాలని అన్నారు. ప్రజలు మీరు తప్పు చేశారు కాబట్టే మిమ్మల్ని శిక్షించారని దాని నుండి గుణపాఠం నేర్చుకోకుండా ఇలాంటి ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యం పై మాకు నమ్మకం ఉందని ప్రజాస్వామ్యంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటాడని అన్నారు. మా పార్టీలో ఏకచేత్రాధిపత్యం ఉండదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య, గోనె ఎల్లప్ప, కల్లూరి చందన, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కుడిత్యాల రవి, కమలాకర్ రావు, గొప్ప దేవయ్య, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అయోమయానికి గురి చేస్తున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా తోడ్పాటు అందిస్తే యూరియా కొరత ఉందంటూ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ రేపటి బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యూరియా కొరత లేకున్నా సరైన అవగాహన లేని ఎమ్మెల్యే అబద్దపు ప్రచారాలు చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని, రేపటి రోజున ఐలాపూర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సంజయ్ వచ్చి సవాల్‌ను స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు నర్సయ్య, గంగాధర్, నారాయణ రెడ్డి, మల్లయ్య, భూమయ్య, రామ లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ



**ప్రజాపక్షం/జగిత్యాల:** మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి. జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితా మాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్, ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినీలు లలితసాహస్ర నామ పారాయణం గావించి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్దలతో కుంకుమపూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. జగిత్యాల పట్టణంలో చింతకుట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మీ సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమపూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి లలితాసహస్ర నామపారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించారు. కుంకుమపూజ అనంతరం లక్కిడీప్ ద్వారా ఎంపికచేసి వారికి అమ్మవారి శేషవస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వాచనములతో సత్కరించారు. అష్టలక్ష్మి దేవాలయం, శివాలయం సహస్ర లింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి , చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి, అర్చన, పాంపట్టి సులోచన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, ఆనంతుల అంజలి, పెద్ది ఆశ్విని, గట్టు భాగ్యలక్ష్మి , మహేంధర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్‌శర్మ, చిలుకుముక్కు నాగరాజు, మహిళ సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయశ్రీ, అన్నపూర్ణ తార, సుజాత, రమాదేవి, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మొరం దందా

**ప్రజాపక్షం/ఎడపల్లి :** పుడమితల్లి గుండెలపై ఆధునిక యంత్రాలతో అక్రమార్కులు చిల్లులు వేస్తున్నారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. వందల ఏళ్ల నాటి విలువైన చరిత్ర కలిగిన గుట్టలు మట్టి కుప్పలుగా మాయమవుతున్నాయి. పచ్చటి ప్రకృతి వనరులు అక్రమార్కుల చేతుల్లో కరిగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంత దారుణానికి ఒడిగడుతున్న సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా సర్కారుకు రావాల్సిన ధనం అక్రమార్కుల జేబులోకి వెళ్తుంది. అధికారుల, నాయకుల అండదండలు ఉన్నాయంటూ అక్రమార్కులు ఏలాంటి అనుమతులు తీసుకోకుండానే యథేచ్ఛగా మొరం దందాను కొనసాగిస్తున్నారు.ఎడపల్లి మండల పరిధిలోని జాన్కంపేట్, వడ్డేపల్లి గ్రామాలతో పాటు ఠాణాకలాన్, కుర్నాపల్లి గ్రామ శివారులలో మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. రోజురోజుకు విస్తరిస్తున్న భవన నిర్మాణాలకు వెంచర్లు, ఇళ్ల కట్టడాలకు మొరం తరలిస్తూ అక్రమార్కులు కోట్లు గడిస్తున్నారు. రహదారులు, ప్రభుత్వ భవన నిర్మాణాలు చెరువు కట్ట పనులు, మట్టి పనులు ఫార్మేషన్ రోడ్డు వేసేందుకు మొరం అవసరం. వీటి పేరున కొందరు అక్రమార్కులు ఇష్టారీతిన తవ్వకాలు చేస్తున్నారు. ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేట్ భూములు ఆఫ్లో దంగా కనువిందు చేసే కొండలు, గుట్టలు వేస్తున్నారు. మొరం తవ్వకాలతో ఏళ్లనాటి కొండగలు గుట్టలు మాయమవుతున్నాయి. ఇలా పట్టణంలో కొందరు అక్రమార్కులు ప్రతినిత్యం వందల టిప్పర్ల మొరం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

**అధికారుల కనుసన్నలోనే...**

మొరం విక్రయాలకు అలవాటు పడిన కొందరు అక్రమార్కులు అదే పనిగా దందా కొనసాగిస్తున్నారు. వారికి కొమ్ముకాసే కొంతమంది చోటామోటా నాయకులకు చూసిచూడనట్లు వ్యవహరించే అధికారులకు కొంత ముట్టచెప్తున్నారు. వాస్తవానికి ఆయా గ్రామాలలో ఉన్న ఖనిజ సంపద కాపాడాల్సిన అధికారుల కనుసన్నలోనే మొరం అక్రమార్కుల పరం అవుతుంది.

**అనుమతులు ఇలా తీసుకోవాలి...**

ప్రభుత్వ ప్రైవేట్ భూముల్లో మొరం తవ్వకాలు చేపట్టిన అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. తవ్వకాలకు ముందుగా గనులు, భూగర్భ శాఖ జిల్లా కార్యాలయంలో అనుమతి పొందాలి. ఇవి రెండు రకాలుగా ఉన్నాయి. స్థానికంగా ఇళ్ల నిర్మాణాలకు తక్కువ మొత్తంలో అవసరం ఉన్న తవ్వకాలను తహసీల్దార్ నుంచి నిరంభ్యంతర పత్రం (ఎంఓసి) తీసుకోవాలి. అనంరం మీ సేవ కేంద్రాల ద్వారా గనుల భూగర్భ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. ప్రైవేట్ భూముల్లో అయితే సంబంధిత పట్టాదారు ఆమోదం కూడా పొందాలి. కానీ అక్రమార్కులు ఇవేమీ తీసుకోకుండా యధేచ్చగా అక్రమంగా మొరం తవ్వకాలు యధేచ్ఛగా చేస్తున్నారు. ఇకనైనా అనుమతులు లేకుండా మొరం తరలించి అక్రమార్కులపై అధికారులు కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

# నూతన ఎంపిడిఓగా సలీం బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎంపిడివోగా మొహమ్మద్ సలీం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలను చేపట్టిన ఎంపిడివోకు మండల స్పెషల్ ఆఫీసర్ బి. నారాయణ, ఎంపిడివో వి. రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు ఆఫీస్ సిబ్బంది, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్‌లు, ఈడిఎస్ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ బహిరంగ చర్చకు రావాలి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** యూరియా పంపిణీ పై అసత్య ఆరోపణలు చేస్తూ అబద్దపు ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గం రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నిన్న పత్రికా ముఖంగా విసిరిన సవాల్‌ను స్వీకరించి ఆగస్టు 2 న కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు దూదిగం గంగాధర్, మాజీ సిడిసి చైర్మన్ వెల్మల సుగుణాకర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దామెర శ్రీనివాస్, తిప్పిరి అశోక్, బొల్లవేని శంకర్, గుమ్మాల రమేష్ పాల్గొన్నారు.

# తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి..



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని ముత్యంపేట అంగన్వాడీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ ఆగస్టు 1వ తారీఖు నుండి ఏడవ తారీఖు వరకు ప్రతి ఏటా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పుట్టిన గంట లోపు చిన్నారులకు తల్లిపాలు పట్టడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుతాయని విశిష్టత పోషక విలువలు అందిస్తాయని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన అక్షరభ్యాసం కార్యక్రమాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రామ్మోహన్ ఎం.ఎల్.హెచ్.పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి ముబీన్, అంగన్వాడీ టీచర్లు ఆమేటి శ్రీలత, దాసరి లక్ష్మి , సుద్దాల కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు తదితరులుఉన్నారు.

# రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానాలు తప్పవు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పట్టణంలో రోడ్లపై చెత్తను వేస్తే జరిమానాలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణానికి చెందిన మొబైల్ షాప్ యజమాని SRSP కాలువల వెంబడి చెత్త వేసినందుకు గాను మున్సిపల్ సిబ్బంది 2000/రూపాయలు జరిమానా విధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, సుధీర్, కుమార్,సాగర్ పాల్గొన్నారు.